# ప్రపంచ ప్రధాన ప్రకృతి సిద్ధమండలాలు

## (Major Natural Regions of the World)

1. మానవుడు తాను నివసిస్తున్న గ్రహం గురించి సాగించిన మొట్టమొదటి పరిశీలన దేని ఆధారంగా చేసింది?

జ. ఉష్ణోగ్రత

2. భూమి ఉపరితలాన్ని ప్రాథమికంగా ఎన్ని ఉష్ణోగ్రతా మండలాలుగా విభజించారు?

జ. 3 1) అత్యుష్ణ మండలం 2) కవోష్ణ సమశీతోష్ణ మండలం 3) అతిశీతల ధృవ మండలం

3. ఓ ప్రదేశపు సహజ వృక్ష సంపద విస్తరణను నిర్దేశించేవి ?

జ. ఆ ప్రాంత ఉష్ణోగ్రత, వర్షపాతం, నేలలు

4. ఓ ప్రదేశం సముద్రతీరానికి దగ్గరగా ఉంటే అక్కడి శీతోష్ణస్థితి ?

జ. సముద్ర సామీప్య శీతోష్ణస్థితి

5. సముద్ర తీరానికి దూరంగా ఉన్న ప్రాంతాల శీతోష్ణస్థితి ?

జ. ఖండాతర్గత శీతోష్ణస్థితి

6. ఒకే రకమైన శీతోష్ణస్థితి, వృక్ష సంపద, జంతుసంపద కలిగిన ప్రదేశమే?

జ. ప్రపంచ ప్రధాన ప్రకృతి సిద్ధ మండం

7. ప్రపంచ ప్రధాన ప్రకృతి సిద్ధ మండలాలను వేటి ఆధారంగా విభజించారు?

జ. అక్షాంశం, సముద్ర సామీప్యం

8. ధృవ హిమచ్ఛాదిత మండలం ఏ అక్షాంశాల మధ్య విస్తరించి ఉంటుంది?

జ. 80 నుంచి 90 డిగ్రీలు

9. మానవుడు సాంస్కృతిక, ఆర్థిక రంగాల్లో ఉత్కృష్టమైన ప్రగతిని సాధించిన మండలం ?

జ. సమశీతోష్ణ మండలం

10. లారెన్షియా రీతి ప్రకృతి సిద్ధ మండలం ఎక్కడ విస్తరించి ఉంది?

జ. ఖండాల తూర్పు భాగంలో 45నుంచి 60 డిగ్రీల అక్షాంశాల మధ్య

## భూమధ్య రేఖా మండలం:

11. భూమధ్యరేఖా మండలాన్ని ఏమని పిలుస్తారు?
జ. ఉష్ణమండల వర్ష ప్రాంతాలు

12. భూమధ్యరేఖా మండలం ఏ అక్షాంశాల మధ్య విస్తరించి ఉంది?
జ. భూమధ్య రేఖకు ఇరువైపులా 10 డిగ్రీల అక్షాంశం వరకు

13. పవనాభిముఖ ప్రాంతాల్లో భూమధ్య రేఖా ప్రాంతాలు ఏ అక్షాంశాల వరకు విస్తరించి ఉన్నాయి?
జ. 15 నుంచి 20 డిగ్రీలు

14. దక్షిణ అమెరికా – అమెజాన్ నదీ పరివాహంలోని భూమధ్య రేఖా ప్రాంతాలు?
జ. బ్రెజిల్, బొలీవియా, పెరూ, ఈక్వెడార్, కొలంబియా, వెనిజులా, గయానా, సురినామ్, ఫ్రెంచ్ గయానా

15. ఆఫ్రికా – కాంగోనదీ పరివాహంలోని భూమధ్య రేఖా ప్రాంతాలు?
జ. ఈక్వటోరియల్ గినీ, గేబన్, కాంగో, జైరె, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, సియారాలియోన్, లైబీరియా, ఐవరీకోస్ట్, టాంగానియా, మొజాంబిక్, మడగాస్కర్

16. ఆసియా ఖండంలోని భూమధ్య రేఖా ప్రాంతాలు?
జ. మలేషియా, సింగపూర్, శ్రీలంక, ఇండోనేషియా, ఫిలిప్పైన్స్ దీవులు, బ్రూనై, సులావెసి, న్యూగనీ, ఓషియేనియా

17. భూమధ్య రేఖా ప్రాంతంలోని భూగోళం చుట్టూ ఏర్పడిన అల్పపీడన మేఖలను ఏమంటారు?
జ. డోల్డ్రమ్స్ (లేదా) భూమధ్య రేఖా ప్రశాంత మండలం

18. రాత్రి, పగలు చాలా వరకు ఒకే కాలపరిమితిని కలిగి ఉండే ప్రకృతి సిద్ధమండలం?
జ. భూమధ్య రేఖా మండలం

19. భూమధ్య రేఖా మండలంలో వర్షపాతం ఏ నెలలో పెరుగుతుంది?
జ. మార్చి, సెప్టెంబర్

20. భూమధ్య రేఖా మండలంలో రాతిని ఆ ప్రాంత చలికాలంగా ఎందుకు వర్ణిస్తారు?
జ. రేయింబవళ్లు ఉష్ణోగ్రతా వ్యత్యాసం 8°C వరకు ఉంటుంది.

21. భూమధ్య రేఖా మండలంలో కురిసే వర్షపాతం ఏ రకానికి చెందింది?
జ. సంవహన వర్షపాతం

22. భూమధ్య రేఖా మండలంలోని ఏ ప్రాంతంలో సంవత్సరంలో 322 రోజులు ఉరుముల శబ్దం వినబడుతుంది?

జ. జ్వావా ద్వీపంలోని బోగోర్

23. భూమధ్య రేఖా ప్రాంతంలో అత్యధిక వర్షపాతం పొందే ప్రాంతం?

జ. కేమరూన్ పర్వత శిఖరం

24. భూమధ్య రేఖా మండలంలోని దట్టమైన అడవులను ఏమని పిలుస్తారు?

జ. సెల్వాలు

25. సెల్వాలలోని వృక్షాల లక్షణాలు?

జ. విశాల పత్రాలు, కఠినదారు, సతతహరితం, వర్షారణ్యాలు

26. చెట్టు 40, 50 మీటర్ల ఎత్తు వరకు పెరిగి కొమ్మలు, రెమ్మలు ఏర్పడి అవి సూర్యకిరణాలు భూమిపై ప్రసరించడానికి వీలులేని దట్టమైన పందిరిలా అల్లుకు పోయే దృశ్యం ఏ మండలంలో కనిపిస్తుంది?

జ. భూమధ్య రేఖా మండలం

27. భూమధ్య రేఖా మండలంలోని అడవుల్లో చెట్ల కాండాల మధ్య ఊయలలు కట్టిన విధంగా అల్లుకుని ఉన్న తీగలను ఏమంటారు?

జ. లయనాలు

28. చూయింగ్ గమ్‌ను తయారుచేసే చికిల్ అనే పదార్థం ఎక్కడి నుంచి లభిస్తుంది?

జ. పశ్చిమ ఇండీస్ దీవుల్లో పెరిగే జాపోట్ వృక్షాల నుంచి

29. భూమధ్య రేఖా ప్రాంతంలో ఎలాంటి జంతువులు ఉంటాయి?

జ. చెట్లపైన నివసించే జంతువులు

30. భూమధ్య రేఖా ప్రాంతపు ప్రధాన విషసర్పం?

జ. వైపర్ (పింజరి)

31. ప్రపంచంలోకెల్లా అతిపొడవైన అనకొండ సర్పాలు ఎక్కడ ఉంటాయి?

జ. లయనాలపైన

32. భూమధ్య రేఖా ప్రాంతంలోని అత్యధిక జన సాంద్రత కల్గిన ప్రాంతం?

జ. జావాద్వీపం

33. భూమధ్య రేఖా మండలంలోని వ్యవసాయం ఏ రకానికి చెందింది?

జ. తోటల పెంపక వ్యవసాయం

35. ప్రపంచంలో సహజ రబ్బరు ఉత్పత్తిలో అగ్ర స్థానం వహిస్తున్న దేశాలు?

జ. మలేషియా, ఇండోనేషియా

35.

| భూమధ్య రేఖా ప్రాంతంలోని ఆటవిక జాతులు | నివాస ప్రాంతం |
|---|---|
| రెడ్ ఇండియన్‌లు | అమెజాన్ నదీ హరివాణం |
| పిగ్మీలు | కాంగో నదీ హరివాణం |
| సమాంగ్ అండ్ సకామి | మలేషియా |
| హెడ్ హంటర్స్ | బోర్నియో |
| కాబు | సుమత్రా ద్వీపం |

36. ప్రపంచంలో గంధకాన్ని అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న దేశం?

జ. మెక్సికో

37. ప్రపంచంలో తగరాన్ని అత్యధికంగా ఉత్పత్తి చేసే దేశం?

జ. మలేషియా

38. బ్రూనై దేశం ప్రధాన ఆర్థిక వనరు?

జ. పెట్రోలియం

39. భూమధ్య రేఖా మండలంలోని అతిపెద్ద నగరం?

జ. సింగపూర్

40. జావా ద్వీపం ప్రధాన పంట?

జ. వరి

## అయన రేఖా/ ఉష్ణ మండల ఎడారులు

41. ఉష్ణమండల ఎడారులు ఏ అక్షాంశాల మధ్య విస్తరించి ఉన్నాయి?

జ. ఖండాల పశ్చిమతీరంలో 15 నుంచి 30 డిగ్రీలు ఉత్తర, దక్షిణ

42. అయనరేఖా(ఉష్ణమండల) ఎడారులు లేని ఖండం?

జ. అంటార్కిటికా

43. ఆఫ్రికాఖండం ఉత్తర ప్రాంతంలో ఉన్న ఉష్ణమండల ఎడారి?

జ. సహారా

44. సహారా ఎడారి ఏ దేశపు పరిమాణానికి రెట్టింపు పరిమాణం కలిగి ఉంది?

జ. అమెరికా సంయుక్త రాష్ట్రాలు

45. సహారా ఎడారి పరిమాణంలో దాదాపు సగభాగం ఉండే మరో ఎడారి?

జ. అరేబియా ఎడారి

46. అరేబియా ఎడారి ఏ ఖండంలో ఉంది?

జ. ఆసియా

47. థార్ ఎడారి ఏయే దేశాల్లో విస్తరించి ఉంది?

జ. భారతదేశం, పాకిస్తాన్

48. థార్ ఎడారి ఏ నదీ లోయలో విస్తరించింది?

జ. సింధు

49. దక్షిణార్థ గోళంలోని అతిపెద్ద ఉష్ణమండల ఎడారి?

జ. ఆస్ట్రేలియా

50. ఆస్ట్రేలియా ఎడారి ఆ దేశంలో ఏ ప్రాతంలో విస్తరించి ఉంది?

జ. పశ్చిమ, దక్షిణ ప్రాంతాల్లో

51. ఆఫ్రికా ఖండపు నైరుతి ప్రాంతంలో విస్తరించిఉన్న ఎడారి?

జ. కలహారి

52. అటకామా ఎడారి ఏ ఖండంలో ఉంది?

జ. దక్షిణ అమెరికా

53. సొనారన్ ఎడారి ఏ ఖండంలో ఉంది?

జ. ఉత్తర అమెరికా

54. ప్రపంచంలో అత్యధిక పగటి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న ప్రకృతి సిద్ధ మండలం?

జ. ఉష్ణమండల ఎడారులు

55. భూమి ఉపరితలంపై ఇంతవరకు నమోదు అయిన అత్యధిక పగటి ఉష్ణోగ్రత?

జ. 57.8°C

56. భూమి ఉపరితలంపై అత్యధిక పగటి ఉష్ణోగ్రత ఎప్పుడు ఎక్కడ నమోదైంది ?

జ. 1922 సెప్టెంబరు 13న సహారా ఎడారికి చెందిన లిబియానాలోని అజీజియా ప్రాంతంలో

57. భూమి ఉపరితలంపై నమోదైన అత్యధిక పగటి ఉష్ణోగ్రతల్లో ఒకటైన 56.7°C ఉష్ణోగ్రత ఎప్పుడు ఎక్కడ నమోదైంది?

జ. మృతలోయలో 1913 సంవత్సరం జూలై 10న

58. ఉష్ణమండల ఎడారుల్లో రేయింబవళ్లు ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంతవరకు ఉంటుంది?

జ. 14°C నుంచి 39°C

59. ఉష్ణమండల ఎడారుల్లో సగటు వర్షపాతం ?

జ. 25 సెం.మీ. కంటే తక్కువ

60. ఉష్ణమండల ఎడారుల్లో వర్షం కురిసిన తర్వాత ఏర్పడే తాత్కాలిక ప్రవాహాలు ప్రవహించే లోయలను ఏమంటారు.

జ. వాడీలు

61. ఉష్ణమండల ఎడారుల్లో వర్షపు నీటితో ఏర్పడిన తాత్కాలిక సరస్సులను ఏమంటారు?

జ. ప్లాయాలు

62. ఎక్సోటిక్ నదులు అంటే?

జ. ఎడారుల ద్వారా ప్రవహించే నదులు

63. ఉష్ణమండల ఎడారుల్లో ప్రవహించే ప్రముఖ నదులు?

జ. ఉత్తర ఆఫ్రికాలోని నైలునది, ఆసియాలోని సింధునది, ఉత్తర అమెరికాలోని కొలరాడోనది, దక్షిణ ఆఫ్రికాలోని ఆరంజ్ నది, ఆస్ట్రేలియాలోని డార్లింగ్ నది

64. మైనపు పూత పూసినట్లు కనిపించే మందపాటి బెరడును కలిగి ఉన్న మొక్కలు ఏ ప్రకృతి సిద్ధమండలంలో ఉంటాయి?

జ. ఉష్ణమండల ఎడారులు

65. ఎడారి ఓడ అని పిలిచే జంతువు?

జ. ఒంటె

66. ఎడారిలో ఒంటెలను ఎందుకోసం పెంచుతారు?

జ. మాంసం, చర్మం, ప్రయాణం, ఆపద సమయంలో తాగునీటి కోసం

67. కలహారి ఎడారిలో నివసించే ఆటవిక జాతివారిని ఏమంటారు?

జ. బుష్‌మన్‌లు

68. బుష్‌మన్‌ల ప్రధాన వృత్తి?

జ. వేట, కందమూలాల సేకరణ

69. ఒయాసిస్ అంటే?

జ. ఎడారిలోని నీరు నిల్వ ఉండే ప్రదేశాలు

SAKSHI

70. ఏ తోటల్ని ఎడారుల్లో ప్రముఖంగా పెంచుతారు?

జ. ఖర్జూరం

71. ఉష్ణమండల ఎడారుల్లో లభించే ప్రధాన ఖనిజం?

జ. ముడి చమురు

72. నైట్రేట్‌లను అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న దేశం?

జ. చిలీ

73. గుయానో అంటే?

జ. పక్షిరెట్టల నుంచి తయారుచేసిన ఎరువు

74. గుయానోను అత్యధికంగా తయారుచేస్తున్న దేశం?

జ. పెరూ

75. ప్రపంచంలోని అతిపెద్ద చమురుశుద్ధి కర్మాగారం ఎక్కడ ఉంది?

జ. ఇరాన్‌లోని అబదాన్

76. ఇస్లాం మతస్థుల పవిత్ర పుణ్యక్షేత్రమైన మక్కా నగరం ఏ దేశంలో ఉంది?

జ. సౌదీ అరేబియా

## సవన్నా ప్రాంతం లేదా ఉష్ణమండల పచ్చిక బయళ్లు

77. సవన్నా ప్రాతం లేదా ఉష్ణమండల పచ్చిక బయళ్ల ప్రాంత ముఖ్య లక్షణం?

జ. సంవత్సరంలో కొంత కాలం వర్షం కురవడం మిగిలిన కాలం పొడిగా ఉండడం

78. విక్టోరియా జలపాతం ఏ నదిపై ఉంది?

జ. ఆఫ్రికాలోని జాంబెజీ నదిపై

79. నయగారా జలపాతం ఏ ఖండంలో ఉంది?

జ. ఉత్తర అమెరికా

80. సవన్నా ప్రాంత ఉనికి?

జ. భూమధ్య రేఖా మండలానికి ధృవం వైపు ఉన్న సరిహద్దుల్లో 5నుంచి 20డిగ్రీల ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య

81. దక్షిణ అమెరికా ఖండంలో కాంపాలు అని పిలుస్తున్న ఉష్ణమండల గడ్డి భూములు ఏ దేశాల్లో విస్తరించి ఉన్నాయి?

జ. బ్రెజిల్, బొలీవియా, పరాగ్వే, అర్జెంటినా

82. వెనిజులా, కొలంబియా దేశాల్లో విస్తరించి ఉన్న సవన్నాలను ఏమంటారు?

జ. లానోలు

83. సవన్నా ప్రాంతాల్లో అత్యధిక వర్షపాతం సంభవించే ప్రాంతం?

జ. హవాలు ద్వీపాల్లోని కౌవాయి ద్వీపంలోని వయలీలి పర్వత శిఖరం

84. మాంసం కోసం పశువులను వధించకపోవడం, పెళ్లిళ్లలో కన్యాశుల్కంగా పశువులను ఇవ్వడం ఏ మండలంలోని ప్రత్యేకత?

జ. సవన్నాలు

85. పంచదార గిన్నెగా ప్రసిద్ధి చెందిన దేశం?

జ. క్యూబా

86. దక్షిణ అమెరికా ఖండంలో పెరిగే ఏ వృక్షం నుంచి టానిక్ తయారౌతోంది?

జ. క్వెబ్రాషో

87. క్యూబా హవానాలు అంటే?

జ. క్యూబాలో లభించే శ్రేష్టమైన చుట్టలు

88. ప్రపంచంలో అనాస పండ్లను అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న దేశం?

జ. హవాయి ద్వీపాలు

89. సవన్నాల్లో పెట్రోలియంను అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న దేశం?

జ. వెనిజులా

90. జమైకా ఏ ఖనిజాన్ని పెద్ద మొత్తాల్లో ఉత్పత్తి చేస్తుంది?

జ. బాక్సైట్

## సమశీతోష్ణ మండల పచ్చిక బయళ్లు(స్టెప్పీ ప్రాంతం)

91. సమశీతోష్ణ మండల పచ్చిక బయళ్ల ప్రాంతంలో ప్రజల ప్రధాన వృత్తి?

జ. పశుపోషణ

92. దక్షిణ అమెరికాలో అర్జెంటీనా దేశంలో యాండీస్ పర్వతాల వర్షచ్ఛాయ ప్రాంతంలో విస్తరించి ఉన్న స్టెప్పీ ప్రాంతాన్ని ఏమంటారు?

జ. పెటగోనియా

93. సమశీతోష్ణ మండల పచ్చిక బయళ్ల ప్రాంతంలో అతి తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే దేశం?

జ. మంగోలియా

94. ది గ్రాండ్ కానియన్ ఆఫ్ కొలరాడో ఎక్కడ ఉంది?

జ. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని నైరుతి ప్రాంతంలో

95. సమశీతోష్ణ మండల పచ్చిక బయళ్లను ఏయే ప్రాంతాల్లో ఏ విధంగా పిలుస్తారు?

జ. యురేషియా – స్టెప్పీలు

ఉత్తర అమెరికా – ప్రయరీలు

దక్షిణ అమెరికా – పంపాలు

దక్షిణ ఆఫ్రికా – వెల్డులు

ఆస్ట్రేలియా – డౌనులు

96. చైనా వాయవ్య ప్రాంతంలోని భూములు ఏ రకానికి చెందినవి?

జ. లోయస్ భూములు

97. ప్రపంచ గోధుమ ధాన్యాగారాలుగా ప్రసిద్ధి చెందిన దేశాలు?

జ. చైనా, స్వతంత్ర రాజ్యాల కామన్‌వెల్త్ (CIS), ఉత్తర అమెరికా ఖండం, ఆస్ట్రేలియాలోని డౌనుల ప్రాంతం

98. సమశీతోష్ణ మండల పచ్చిక బయళ్ల ప్రాంతంలో అమలులో ఉన్న వ్యవసాయం?

జ. విస్తృత వ్యవసాయం

99. అంగోరా జాతి గొర్రెల్ని పెద్దసంఖ్యలో ఎక్కడ పెంచుతున్నారు?

జ. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో

100. ప్రపంచంలోకెల్లా పెద్ద ఎత్తున గొర్రెల్ని పెంచుతున్న ప్రాంతం?

జ. పెటగోనియా ప్రాంతం

101. ఎస్టాన్షియాస్ అంటే?

జ. గొర్రెల్ని పెంచే ఎస్టేట్లు

102. బంగారు నిక్షేపాలకు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రాంతం?

జ. విట్‌వాటర్స్ రాండ్

103. వజ్రాల నిక్షేపాలకు ప్రపంచ ప్రసిద్ధి చెందింది?

జ. కింబర్లె

104. కార్ల్స్‌బాడ్ గుహలు ఏ దేశంలో ఉన్నాయి?

జ. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో

SAKSHI